www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 12, అక్టోబర్ 2024 | పేజీలు: 04

## మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

• ఎమ్మెల్యే మేఘారెడ్డి

వివరాలు 02లో..



# విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

**మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి** విషజ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ఆయన కొత్తకోట మండలంలోని కానాయపల్లిలో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా మిగతా 2లో..





# పువ్వులనే పూజించేది బతుకమ్మ పండగ

• మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

• బహుమతులు అందజేసిన కార్పొరేటర్ అనిల్ యాదవ్



మీర్ పేట్ ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**పువ్వులనే పూజించేది బతుకమ్మ పండుగ అని మీర్‌పేట్** మునిసిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. గురువారం రాత్రి శ్రీ సాయి కృపా నగర్ కాలనీ, జయభారత్ నగర్ కాలనీ, విజయపురి కాలనీ, పాష్ కాలనీ ఫేస్ 2, సాయి సామ్రాట్ నగర్ కాలనీ, దాసరి నారాయణరావు కాలనీ వాసులు మంత్రాల చెరువు దగ్గర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, కర్మన్ ఘాట్ దేవస్థానం డైరెక్టర్ మిగతా 2లో..



# విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహసీల్దార్ తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన..**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లోని ఈడిడి, ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందించారు. ల్యాబ్‌లో రోగులకు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మదనాపురం మండలంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సందర్శించి ఎలా నడుస్తోంది. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మదనాపురం తహసీల్దార్ అబ్రహం, ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైద్య శాఖ ఏవో సాయినాథ్ రెడ్డి, పీవో పరిమళ, వైద్యాధికారిణి అసియా బేగం, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్య ప్రాథమిక అంశంగా పటిష్ట చర్యలు

- ఆదర్శంగా రఘునాథపాలెం మండలంగా తీర్చిదిద్దుతున్నాం
- పిల్లలు చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్త పాటించాలి
- మంచుకొండ లిఫ్ట్ పనులు త్వరలో ప్రారంభం
- రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు శంకుస్థాపన
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, అక్టోబర్ 11-(నేటి ఫోకస్‌న్యూస్)

విద్య ప్రాధాన్యత అంశంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తుందని, పేద ప్రజలకు ప్రపంచంతో పోటీపడే విద్య అందే దిశగా పటిష్ట చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి, రఘునాథపాలెం మండలం జింకలతండా వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల పనులకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. సమాజానికి కావలసిన అత్యంత ప్రాధాన్యత అంశం విద్య అని, ముఖ్యమంత్రి పదవిలో వచ్చిన దగ్గర నుంచి గత 20, 30 సంవత్సరాలుగా ప్రభుత్వాలు విద్యపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టకపోవడం వల్ల మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడలేకపోతున్నారని ఆలోచించి, ప్రపంచంతో పోటీ పడే విధంగా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మానవజాతి పురోగతికి అవసరమైన విద్య, వైద్యం పకడ్బందీగా ఉండటం చాలా అవసరమని, దీనిని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించారని అన్నారు. అభివృద్ధి పరంగా మన దేశం కంటే చాలా



దేశాలు ముందు ఉన్నాయని, వాటితో పోటీ పడాలంటే మన విద్యార్థులకు మంచి శిక్షణ కావాలని, అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ విద్యా సంస్థల రూపకల్పన చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహేరా, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, నగర కార్పొరేటర్ కమర్తపు మురళి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురికి ఉద్యోగాలు

- సన్మానించి, అభినందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, అక్టోబర్ 11-(నేటి ఫోకస్‌న్యూస్):

డీఎస్సీ లో ఉద్యోగం పొందిన జీళ్ళచెరువు గ్రామానికి చెందిన మండవ హరికృష్ణ కుమార్తె ప్రియాంక, అలాగే కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన రెండవ కుమార్తె ఉదయశ్రీ లను రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించి, అభినందించారు. డీఎస్సీ లో 11వ ర్యాంక్ సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన మండవ ప్రియాంక గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందించారు. కాగా శుక్రవారం కూసుమంచి క్యాంప్ కార్యాలయం కు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ప్రియాంక, కొత్తగూడెం లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఆమె సోదరి ఉదయశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మంత్రిని కలిసి మాట్లాడారు. తండ్రి మండవ హరికృష్ణ ఫారెస్ట్ లో ఉద్యోగం చేస్తుండగా, పెద్ద కుమార్తె ప్రియాంక డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్ట్ కు ఎంపికైయ్యారు. ఆమె సోదరి కానిస్టేబుల్ గా పని చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారిని అభినందించారు. స్వీట్ నోట్లో పెట్టి, శాలువాలు కప్పి ఇంట్లో ముగ్గురు ఉద్యోగం పొందడం సంతోషకరమని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి , కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, చిలకబత్తిని రామారావు, గోపి సింహాద్రి తదితరులు హాజరైయ్యారు.





# పువ్వులనే పూజించేది బతుకమ్మ పండగ

(మొదటిపేజీ తరువాయి..)

మేకల యాదగిరి, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మ సంబరాలను వీక్షించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడంతో పాటు బతుకమ్మలతో వచ్చిన ప్రతి మహిళకు అనిత అనిల్ కుమార్ యాదవ్ దంపతులు తమ సొంత నిధులతో కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిరోజు దేవుళ్ళను పువ్వులతో పూజ చేస్తే బతుకమ్మలను మాత్రం పూలతో పూజిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరుపుకునే పండగలలో బతుకమ్మ పండుగ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని మహిళలు సంస్కారవంతంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం రాష్ట్రానికే శుభసూచకమని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లెలగూడ, మీర్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. శుక్రవారం జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ పిహెచ్సి కేటగిరీల ప్రకారం డిప్పు పద్ధతిన షాపులు కేటాయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లు ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారుల ఎంపికను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి సమీకృత మార్కెట్ కమిటీకి ఆదాయం వచ్చేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, టెలికం బోర్డు మెంబర్ శంకర్ ప్రసాద్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# నంది కందిలో బతుకమ్మ సంబరాలు





**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) అక్టోబర్ 11**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో మాజీ సర్పంచ్ కుందేన రాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి బతుకమ్మ పాటలు ఆడబిడ్డల ఆటలతో ఎటుచూసిన సందడిగా కనుల విందుగా ఏర్పడింది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా కొన సాగాయి. ఉదయం నుంచే ప్రతి ఇంట్లో మహిళలు యువతులు బతుకమ్మను తయారు చేశారు. తీరొక పూలతో బతుకమ్మలను పేర్చారు, అనంతరం పసుపు కుంకుమలతో తయారుచేసిన గౌరమ్మను పూజించారు. మహిళలు వారి వారి ఇంటి ముందు బతుకమ్మను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో ఆడారు. అనంతరం గ్రామం తరపున మహిళలు, స్త్రీలు బతుకమ్మలన్నింటిని ఒక దగ్గర పేర్చి నంది కంది గ్రామం తరపున భారీగా యువతులు, మహిళలు కోలాటాలతో బతుకమ్మ డీజే పాటల డాన్సులతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండు గను నంది కంది గ్రామం తరపున నిర్వహించుకోవడం జరిగింది. మహిళలు ఒకరికొ కరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. బతుకమ్మను నంది కంది చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సునీల్, మాజీ ఎంపిటిసి సునీత సుధా కర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు మెంబర్లు, నాయకులు గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.



## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### ఓల్డ్ బోయిన్ పల్లి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి, కంటోన్మెంట్ అక్టోబర్ 11:**

దసరా పండుగ పురస్కరించుకోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ప్రజలకు, శ్రేయోభిలాషులకు కార్యకర్తలకు నాయకులకు ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దసరా శు భాకాంక్షలు తెలిపారు.. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చుతూ వారి వారి వ్యాపార కార్యకలాపాల్లో వారి ఉద్యోగాల్లో ముందుకు వెళ్లాలని, విద్యార్థులు చదువుల్లో రాణిస్తూ, యువత ఉద్యోగ ఉపాధి వ్యాపారాలలో అభివృద్ధి సాధించాలని, అందరికీ విజయం చేకూర్చాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కోరారు.




## యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

### -ఎమ్మెల్యే మేఘూరెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

చదువుకున్న యువత ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మెగారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన హాసిని లేడీస్ ఎంపోరియం షాప్ ను ఆయన సందర్శించి షాపు యజమానురాలు ప్రియాంకను అభినందించారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందేలా తగిన స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు.

# చాపలకేరి మహంకాళి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)అక్టోబర్ :11**


సదాశివపేట పట్టణంలో చాపలకేరి నందు నెలకొనియున్న శ్రీ మహంకాళి దేవాలయము నందు నిర్వహించిన దేవి నవరాత్రులను పురస్కరించుకుని చివరి అవతారమైన దుర్గాదేవి ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహంకాళి అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రాతఃకాల సమయంలో అమ్మవారికి అభిషేకము, కుంకుమార్చన, పుష్పాలంకరణను ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ ఆలయం చాలా పురాతనమైనదని, అమ్మవారు భక్తులకు ఎల్లవేళలా కోరిన కోరికలను తీరుస్తున్నదని, ప్రతి సంవత్సరం కూడా ఆలయ కమిటీ వారు అమ్మవారికి నవరాత్రులను నిర్వహిస్తూ ప్రతిరోజు సాయంకాలం పూజా అనంతరం ఆలయంలో భక్తులు భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని తెలియపరిచారు. నవరాత్రులలో చివరిరోజైనా దుర్గామాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారన్నారు. పులి మామిడి రాజు ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి భక్తులందరికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శి నల్ల శంకర్, సహాయ కార్యదర్శి చాపల హనుమంతు, కార్యదర్శులు నల్ల మల్లేశం, సాయి కిరణ్, ప్రవీణ్, నరేందర్ , మహేష్, వినోద్, మనోహర్, శశి, వార్డు



కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, ఓదెల రాజేశ్వరి మాణిక్ రావ్, గుండు రవి, బామిని రవి, నెమలి కొండ వేణు మాధవ్, చిల్వేరి మహేష్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ , తాలెల్మ రాము, ఆనంద్, అఖిల్ , మనోజ్, నాగరాజు, సోమశంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మను దర్శించుకున్న నగర సి.పి, సి.వి ఆనంద్





ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 11:

సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో వెలసిన శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, ఆలయ అధ్యక్షుడు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా రోజు ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకరణతో నిర్వహిస్తున్నారు. 8వ రోజు శ్రీ బంగారు మైసమ్మ తల్లి దుర్గామాత దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నగర పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కమిషనర్ ను శాలువాతో, గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నగర సి.పి సి.వి ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు. శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని చిన్న గుడిలో ఉన్న ఆలయాన్ని భక్తిశ్రద్ధలతో ఎంతో కష్టపడి ఆలయ కమిటీ సభ్యులు అభివృద్ధి చేశారని అమ్మవారి దీవెనలు కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరి పై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గా మాత హోమంలో పాల్గొన్న రామకృష్ణ దంపతులు

## మహేంద్ర హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బతుకమ్మ సంబరాలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 11:

దేవీ నవరాత్రులలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ వార్డ్ 5, కాకగూడ హనుమాన్ ఆలయం వద్ద ప్రతిష్టించిన దుర్గామాత వద్ద శుక్రవారం నిర్వహించిన హోమం కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మెంబర్ జన్యావుల రామకృష్ణ, ఆయన సతీమణి మాజీ బోర్డ్ మెంబర్ అనురాధ కలిసి పాల్గొన్నారు. మొదటగా దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి హేమంత్ శర్మ, భిక్షపతి, శంకర్, బాలకృష్ణ, పరశురామ్, ఆలయ కమిటీ సభ్యులు, మహేంద్ర హిల్స్ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.



# జి టి ఆర్ ఆధ్వర్యంలో పెద్దమ్మ మందిరంలో అన్నదానం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) అక్టోబర్ :11

పట్టణ పరిధిలోని రజకకేరి పెద్దమ్మ మందిరంలో జిటిఆర్ డెవలపర్ గారెల గౌరీ దేవి తుల్జారాం దంపతులు అమ్మవారికి అభిషేకం పూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ ఆకుల శివకుమార్, మాజీ కౌన్సిలర్ రాయపాటి రమేష్, సంగమేశ్వర్ రెడ్డి.హగారెల అరుణ్ కుమార్,అనిల్ కుమార్,ఆకాష్, రాహుల్,రజక సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్,గోవర్ధన్, పంచలింగాల హనుమాన్. ప్రతాప్, కిషోర్, వీరేశం, రాజు, నర్సింలు, తదితర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.





# మోమిన్ పేట పట్టణంలో ఆర్ ఎస్ ఎస్ మార్చ్ ఫాస్ట్

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి) అక్టోబర్ :11




వికారాబాద్ జిల్లా మోమిన్ పెట పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో మార్చ్ ఫాస్ట్ ను సంగమేశ్వర మందిరం నుండి ప్రారంభించి మాణిక్య గుడి వద్దకు చేరుకొని ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం కన్నా ముందు ఆర్ ఎస్ ఎస్ సంస్థ ఏర్పాటు చేసి భారతదేశం లో స్వచ్ఛంద సేవ సంస్థ ఈ సంస్థ భారతదేశం గురించి ఏర్పాటు చేయ నైనది. భారతదేశంలో వంద సంవత్సరాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా వంద సంవత్సరాలు పూర్తి%అ% చేసుకున్న సంస్థ ఉన్నది. అంటే అది ఆర్ ఎస్ ఎస్ సంస్థ అని తెలిపినారు.

# శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు

## జంపన్న ప్రతాప్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 11:



అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శుక్రవారం నాడు బోయిన్ పల్లి బాపూజీ నగర్ లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో మహిషాసురమార్ధిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీ గణేష్ అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీగణేష్. ఈ కార్యక్రమంలో జంపన్న ప్రతాప్, అజయ్, బాలరాజు యాదవ్, దేవాలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, రామారావు, శరత్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.